


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 102 సోమవారం 14-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..




- ఏకకాలంలో కోటి మంది బ్రౌజ్ చేసినా సవ్యంగా పనిచేసేలా సర్వర్
- రంగుల్లో అక్షరాలు.. పంటలకు ఆకుపచ్చ, సాగునీటికి నీలం రంగులతో లోగో
- లోగోలో తెలంగాణ తల్లి విగ్రహానికి చోటు
- సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం భేటీ నేడే ఆవిష్కరణ.. నాగార్జున సాగర్,
- తిరుమలగిరి, కీసరలో పైలెట్ ప్రాజెక్టు 566 రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం

## తెలుగు ఆంగ్లం ఉర్దూలో..
# భూ భారతి

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** భూ భారతి వెబ్‌సైట్‌ను తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పోర్టల్‌లో వాడే భాషకు సంబంధించిన ఫాంట్ అందరికీ అర్థమయ్యేలా.. ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని సూచించారు. ధరణి స్థానంలో తీసుకురానున్న భూభారతి చట్టం, పోర్టల్, లోగో విషయాల్లో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సీఎం.. శని, ఆదివారాల్లో జరిగిన సమీక్షల సందర్భంగా కీలక సూచనలు చేశారు. భూభారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చాక నాణ్యమైన వనరులున్న సర్వర్‌ను వినియోగించాలని, ఏకకాలంలో కోటి మంది బ్రౌజ్ చేసినా.. సవ్యంగా పనిచేయాలని ఆదేశించారు. "అంతేకాదు.. సాంకేతికత, అవసరమైన బ్యాక్‌పను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకోసం వివిధ రాష్ట్రాలు వినియోగిస్తున్న సాంకేతికతపై అధ్యయనం చేయాలి" అని పేర్కొన్నారు. సైబర్ దాడులను ధీటుగా ఎదుర్కొనేలా పోర్టల్‌ను సన్నద్ధం చేయాలన్నారు. "రాజకీయంగా మమ్మల్ని ఎదుర్కోలేనివాళ్లు.. సాంకేతికంగా కృత్రిమ మేధ(ఏఐ)ని వినియోగించి, పోర్టల్‌లో బగ్స్‌ని సృష్టించే ప్రమాదాలున్నాయి. అధికారులు కూడా సైబర్ సెక్యూరిటీపై దృష్టిసారించాలి. ఏఐని వినియోగించుకుని, సర్వర్‌కు, పోర్టల్‌కు భద్రత కల్పించాలి. ఏఐ సాయంతో ఎప్పటికప్పుడు సైబర్ సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించేలా నిఘా ఉంచాలి. పటిష్ఠమైన ఫైర్‌వాల్స్‌ను వినియోగించాలి. అవసరమైతే సైబర్‌క్రైమ్ విభాగం సహకారం తీసుకోవాలి. వందేళ్లు పనిచేసేలా పోర్టల్ ఉండాలి. పోర్టల్ రియల్-టైమ్ అనుభవంలో ఊహించని సమస్యలు తలెత్తే ప్రమాదముంది.

అలాంటి సమస్యలు వచ్చిన వెంటనే సరిచేయగలగాలి. అందుకే.. ఈ పోర్టల్ నిర్వహణను విశ్వసనీయత ఉన్న సంస్థకు అప్పగించాలి" అని మార్గనిర్దేశనం చేశారు. ధరణితో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను భూభారతి పోర్టల్ పరిష్కరించేలా ఉండాలన్నారు. ఇందుకోసం పోర్టల్ అందుబాటులోకి రాగానే.. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. "భూభారతి విషయంలో అలసత్వం వద్దు. అధికారులు, కలెక్టర్లు నిర్లక్ష్యం వహించినా.. ఏవైనా తప్పులు దొర్లినా ఉపేక్షించేది లేదు" అని సున్నితంగా హెచ్చరించారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి మండలంలో భూభారతిపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. భూభారతి లోగోపైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించారు. గతంలో డిజైన్ అయిన పలు లోగోలను అధికారులు సీఎంకు చూపించారు.

వాటన్నింటినీ ఆయన తిరస్కరిస్తూ.. లోగో విషయంలో కీలక సూచన చేశారు. "పంటలకు సంకేతంగా ఆకుపచ్చ రంగు.. సాగునీటికి సంకేతంగా నీలం రంగును వాడాలి. అందులో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిబింబించేలా లోగోను తీర్చిదిద్దాలి" అని అప్పట్లో ఆదేశించారు. ఆ మేరకు చూడముచ్చటైన లోగోను రూపొందించినట్లు తెలిసింది. భూభారతి పోర్టల్‌లో 'తెలంగాణ రైజింగ్' లోగోను కూడా అప్‌లోడ్ చేస్తారని సమాచారం. భూభారతితోపాటు.. హౌసింగ్, వేసవి నేపథ్యంలో తాగునీటిపై సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం కానున్నారు.

## బెంగాల్‌లోకి బంగ్లా ఉగ్రవాదం
### 'వక్ఫ్' అల్లర్లలో జేఎంబీ ఉగ్రసంస్థ.. 7 జిల్లాల్లోకి విస్తరణ

- మదర్సాల నుంచి ఎంపికలు.. కేంద్ర నిఘా వర్గాల ఆందోళన
- అల్లర్లతో మాల్దాకు పారిపోయిన 400 మంది హిందువులు
- కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించండి: బీజేపీ




**కోల్‌కతా, ఏప్రిల్ 13:** కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్‌లో హింస వెనుక బంగ్లాదేశ్‌కు చెందిన ఓ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం ఉన్నట్టు కేంద్ర అత్యున్నత నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతంలో బెంగాల్‌లో దాడులు చేసిన చరిత్ర జమాతుల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌కు(జేఎమ్‌బీ) ఉంది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి బెంగాల్‌పై పట్టు బిగిస్తున్నదని, ఏడు సరిహద్దు జిల్లాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నదని ఈ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా ఆ జిల్లాల్లోని మదర్సాల నుంచి యువకులను భారీగా జేఎమ్‌బీ నియమించుకుంటోందని చెబుతున్నాయి. ముర్షిదాబాద్, 24 పరగణాల జిల్లాల్లో మొదలైన అల్లర్ల వెనుక ఉన్నది ఈ సంస్థయేనని అంటున్నాయి. దీనివల్ల బెంగాల్ తీవ్రమైన శాంతిభద్రతల సమస్యను ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇస్లామిక్ ఎజెండా కింద తాజాగా వక్ఫ్ ఆందోళనలను రగుల్చుతున్నదనే భయాందోళనలను నిఘా సంస్థలు వ్యక్తం చేస్తున్నాయి. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో ఆదివారం బిఎస్ఎఫ్ కు చెందిన 8కంపెనీల జవాన్లు, వెయ్యిమంది పోలీసులను మోహరించారు. ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. డీజీ స్థాయి నుంచి అదనపు ఎస్పీ స్థాయి వరకు.. కీలక పోలీసు అధికారులు పరిస్థితులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇదిలాఉండగా, అల్లర్ల తర్వాత దాదాపు 400 మంది హిందువులు ముర్షిదాబాద్, ధూలియన్ తదితర ప్రాంతాలను వదిలిపెట్టి భగీరథి నదిని దాటి పొరుగు జిల్లా మాల్దాకు పారిపోయినట్టు బెంగాల్ బీజేపీ చీఫ్ సువేందు అధికారి తెలిపారు. సీఎం మమతా బెనర్జీ బుజ్జగింపు రాజకీయాల కోసం కావాలనే బెంగాల్‌లో ఇస్లామిక్ ఉగ్రవాదం విస్తరించడానికి అవకాశం కల్పిస్తున్నారని ఆయన ఆరోపించారు. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ఏరియాలుగా ప్రకటించాలంటూ కేంద్రానికి బీజేపీ ఎంపీ జ్యోతిర్మయి సింగ్ లేఖ రాశారు.

## లా కమిషన్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ దినేశ మహేశ్వరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: లా కమిషన్ చైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దినేష్ మహేశ్వరి నియమితులయ్యే అవకాశం ఉందని ఆదివారం విశ్వసనీయవర్గాలు తెలిపాయి. 23వ లా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఆయనను నియమిస్తూ ఈ వారంలోనే నోటిఫికేషన్ రావచ్చని పేర్కొన్నాయి. 23వ లా కమిషన్‌ను గత ఏడాది సెప్టెంబరు రెండో తేదీన కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాని కాలపరిమితి మూడేళ్లని పేర్కొంది. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయవచ్చా, లేదా అన్న విషయాన్ని అధ్యయనం చేసే బా?ధ్యతను కూడా ఈ కమిషన్‌కు అప్పగించింది. జస్టిస్ దినేష్ మహేశ్వరి తొలుత 2004లో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి 2023 మే 14న పదవీ విరమణ చేశారు.

## రేవంత్‌రెడ్డి తీరుతో అధికారులు జైలుకు: హరీశ్



**గజ్వేల్/హైదరాబాద్, ఏప్రిల్ 13:** హెచ్‌సీయూ భూముల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో అధికారులు జైలుకు వెళ్లే అవకాశముందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించగా, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డితో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యంతో మరో డ్రామాకు తెర లేపారని, ప్రస్తుతం ఇస్తున్న సన్నబియ్యంలో 40% నూకలే ఉంటున్నాయని, నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్నవారిలో ఇద్దరి మృతదేహాలను వెలికితీసి చేతులు దులుపుకొన్నారని, సహాయక చర్యల పేరిట ఇంకెన్నిరోజులు కాలయాపన చేస్తారని ఎక్స్ వేదికగా హరీశ్ రావు ప్రశ్నించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్‌ను అవమానిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, మేడే రాజీవ్‌సాగర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్కార్ అవలంబిస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు.

# గడువు వద్దు...

- బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు సమయం నిర్దేశించడాన్ని పునఃపరిశీలించాలి
- సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేయనున్న కేంద్రం
- కేంద్రం లేవనెత్తిన పలు అంశాలను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదంటున్న అధికారులు
- సాంకేతికంగా రద్దయిన బిల్లులకు ఈ తీర్పు ప్రాణం పోసేలా ఉందని వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడంపై రివ్యూ పిటిషన్ వేసేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధమైంది. తీర్పును పునఃపరిశీలించాలని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనాన్ని కోరనుంది. కేంద్రం లేవనెత్తిన పలు అంశాలు సుప్రీంకోర్టులో వాదనల సందర్భంగా సరిగా ప్రస్తావనకు రాలేదని, వాటిని పరిగణనలోకి తీసుకుని సుప్రీం తీర్పును పునః పరిశీలించాల్సి ఉంటుందని సీనియర్ అధికారులు తెలిపారు. ఈ మేరకు పిటిషన్‌ను సిద్ధం చేసే ప్రక్రియ మొదలైందని వెల్లడించారు. రాష్ట్రాల చట్టాలకు రాష్ట్రపతి ఆమోదం, ఇతర నిర్ణయాలకు సంబంధించి కేంద్ర హోంశాఖ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పు ఈ అంశానికే సంబంధించినది కావడంతో రివ్యూ పిటిషన్ వేసేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధమైంది.

**రద్దయిన బిల్లులకూ ప్రాణం పోసేలా..!**

అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తొక్కిపెడుతున్నారంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా... గరిష్ఠంగా 3నెలల్లో నిర్ణయం తెలపాలంటూ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అందులో గవర్నర్లు పరిశీలన కోసం పంపిన రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతి కూడా మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. అయితే సుప్రీంలో వాదనల సందర్భంగా కేంద్రం లేవనెత్తిన పలు అంశాలు సరిగా ప్రస్తావనకు రాలేదని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రద్దయిన (ల్యాప్స్ అయిన) బిల్లులకు తిరిగి ప్రాణం పోసేలా ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ఏదైనా బిల్లును గవర్నర్ తిప్పిపంపినా, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోకుండా ఆపేసినా.. ఆ బిల్లు రద్దయినట్టేనని తెలిపారు. సదరు బిల్లును యథాతథంగా గానీ, మార్పులు చేసిగానీ తిరిగి శాసనసభలో ఆమోదించాల్సిందేనని స్పష్టం చేశారు.

## కృష్ణా, గోదావరి జలాల ద్వారా సాగునీరు
### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 13** చౌటుప్ప ల్ ప్రాంతంలో నెలకొన్న సాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు కృష్ణా, గోదావరి జలాలను రప్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నూతన పాలక మండలితో కార్యదర్శి రవీందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిస్తానన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టలను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పూర్తి చేయిస్తున్నారన్నారు. ఏఎంసీ నూతన పాలక వర్గం రైతులకు మెరుగైన సేవలను అందించాలని, పదవులను అలంకారంగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, మార్కెట్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే కిరీటంగా కాకుండా బాధ్యతగా భావిస్తానని, 119 అసెంబ్లీ స్థానాల్లో మునుగోడును నంబరువన్‌గా చేస్తానన్నారు. తనకు ప్రచారం చేసుకోవడం ఇష్టం ఉండదని, పనులు చేసి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకుంటానన్నారు.


## యాదగిరికొండపై భక్తుల సందడి
### ప్రసాద విక్రయాల వద్ద భక్తుల రద్దీ
### నిత్యాదాయం రూ.54.91 లక్షలు

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో కొండపై సందడి నెలకొంది. శని, ఆదివారం వారాంతపు సెలవు, సోమవారం (అంబేద్కర్ జయంతి) వరుసగా మూడు సెలవు రోజులు రావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. కొండకింద పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయి వైకుంఠ ద్వారం ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేశారు. ఉభయ (ప్రత్యేక, ధర్మదర్శన) క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి మధ్యాహం వరకు రద్దీగా ఉన్నాయి. వీఐపీ టికెట్ దర్శనానికి గంటన్నర, ధర్మదర్శనానికి రెండు గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. మధ్యాహ్నం గంటసేపు ఆరగింపు సమ యంలో క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. ప్రధానాలయం, ఉత్తర ప్రాకార మండపం, కొండకింద వ్రత మండపాలు, లక్ష్మీ పుష్కరిణి, అన్నప్రసాద సత్రం, బస్టాండ్, కొండపైన తిరువీధులు, బస్టాండ్, ప్రసా ద విక్రయశాలల్లో కూడా భక్తుల సందడి నెలకొంది. వేసవి తాపానికి తట్టుకోలేక కొండబండపై భక్తులు పరుగులు పెట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.54,91,048ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. సుప్రభాత సేవతోస్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు సంప్రదాయరీతిలో నిత్యపూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు.

అనుబంధ ఆలయమైన పాతగుట్టలోనూ స్వామి, అమ్మవార్లకు నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. శివాల యంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆయన ద్వారబంధనం చేశారు.

# ఉదయ్ రెడ్డి వివాహ వేడుక

### హాజరైన రామచంద్రనాయక్ ఎంపీ బలరాం నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 13**
దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో దంతాలపల్లికి చెందిన ఉదయ్ రెడ్డి భాగ్యశ్రీ దంపతుల వివాహ వేడుక జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మరియు మహబూబా బాద్ ఎంపి బలరాం నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే పర్యటన

### మండల పార్టీ అధ్యక్షుడు పట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 13**



దంతాలపల్లి మండలంలో డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ రేపు 14/04/2025 1. మధ్యాహ్నం 2:00 గంటలకు
దంతాలపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తారు
2. మధ్యాహ్నం 3: గున్నెపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తారు
3. మధ్యాహ్నం 4:00 లికుమ్మరి కుంట్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం
కావున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు లు కార్యకర్తలు అందరూ ?ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయగలరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూగులోత్ భట్టు నాయక్ తెలిపాడు.

## 27వ తారీకు ఎలకతుర్తి వరంగల్ లో జరుగు మహాసభను జయప్రదం చేయాలి

### 5వార్డు అధ్యక్షుడు బాలు నాయక్ పిలుపు



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 13**
తొర్రూరు లోని 5వ వార్డ్ లో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈరోజు ఐదో వార్డులో నిర్వహించిన సమావేశాన్ని కి బిఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు ధరావత్ బాలు అధ్యక్షణ సమావేశం నిర్వహించడమ్ జరిగింది ఈ సమావేశానికి విచ్చేసిన పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి జిల్లా మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్లు కర్నే నాగరాజు పేర్ల జంపా సీనియర్ రాష్ట్ర నాయకుడు శమకురీ ఐలన్న ఐదవ వార్డు ముఖ్య నాయకులు వార్డ్ మాజీ కౌన్సిలర్ ధరావత్ సునీత జయసింగ్ మాజీ ఎంపీటీసీ ధరావత్ భీమా నాయక్ ధరావత్ నెహ్రూ బద్రు సర్వర్ పూలు మోహన్ రవికుమార్ భుక్య అరుణ్ ధారావత్ అరుణ్ సురేష్ సురేష్ రాము అన్వేష్ అగ్గిరాం బొజ్జ శశి కుమార్ భరత్ తదితరులు ఈ సమావేశానికి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 13**



తొర్రూరు మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో తొర్రూరు పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాజీ ఎన్నమనేని శ్రీనివాస్ రావు, కర్నే నాగరాజు, పేర్ల జంపా, ఎనిమిదవ వార్డు ఇన్చార్జ్ సామల (మెకానిక్) రాజు,రాయిశెట్టి వెంకన్న , వెంకటరమణ, సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు రజితోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# పెద్ద ముప్పారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యకమం

### మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 13**
దంతాలపల్లి మండలం పెదంపురం గ్రామంలో ఏఐసీసీ మరియు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆదేశానుసారం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ గారి సలహా సూచనలు మేరకు ఈరోజు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని పెద్దముప్పారం గ్రామంలో గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తొర్రూర్ %ు% దంతాలపల్లి అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్ జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. కొమ్మినేని సతీష్. పొన్నెటీ బాలాజీ. జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్.నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ .మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు. నెమ్మది యాకన్న.తండా రాములు. నవీన్ రెడ్డి. రమేష్ రెడ్డి. మధుకర్ రెడ్డి.దుండీ వెంకటేశ్వర్లు. జానీపాషా. ఎర్రం వెంకటారాములు. %ూజ% మహేన్. వెలిశాల శంకర్. ప్రసన్న.గురుమూర్తి. సోమన్న. బొడ్డుపల్లి వెంకన్న.యాకన్న గ్రామ పార్టీల అధ్యక్షులు. పొడుపుగంటి ఆంజీ.ఎల్లు



శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న. చిల్లాసత్యనారాయణ.మహేందర్ రెడ్డి.దైద వెంకన్న.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి సమ్మక్క సారక్కలు బాగున్నారా..

### చెల్లి యశస్విని రెడ్డి బాగున్నవా.. అక్క ఝాన్సి రెడ్డి బాగున్నవా..

### అడబిడ్డలపై సీఎం రేవంత్ రెడ్డి ఆత్మీయ పలకరింపు..

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 13**
తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభ్యర్థన.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, ముఖ్యంగా తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.. తొర్రురు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి %ఖఖీ×ణజ% (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిధుల ద్వారా రూ.50 కోట్ల మేర నిధులు కేటాయించాలన్న అభ్యర్థనను సీఎం కి వినతించారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా మరియు ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు అత్యవసరమని వివరించారు. ఈ అభ్యర్థనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. సీఎం ని కలిసిన వారిలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డా, లక్ష్మీనారాయణ, తదితరులు, ఉన్నారు.



# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### తొర్రూరు మండలం మాజీ ఎంపీపీ అంజయ్య

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 13**
తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ సమావేశంలో మాజీ ఎంపీపీ అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల హామీలు ఇచ్చి నెరవేర్చక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు గ్రహించారని అన్నారు .ఈ నెల 27 తారీఖున జరుగు రజితోత్సవ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని కోరినారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, కార్యదర్శి నల్లమస ప్రమోదు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్కే అంకుష్ ,గ్రామాల ఇన్చార్జిలు కాలు నాయక్ ,మయూరి వెంకన్న స్వామి ,వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచులు శీలం లింగన్న గౌడ్, నరసింహ నాయక్, శీలం వెంకన్న, వీరారెడ్డి, రవీందర్ రెడ్డి ,గుండాల యాదయ్య, బద్రు నాయక్, పూల్య నాయక్, రామచంద్రు యాకయ్య శీలం సంపత్ , కొండ మధుకర్ గాదగాని



వెంకన్న పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహు ముచ్చటగా బ్రహ్మోత్సవాలు..!

### వైభవోపేతంగా పెద్దాపూర్ యోగానందుడి జాతర ఉత్సవాలు

**తొలి సమయం పెద్దాపూర్**
పెద్దాపూర్ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. శనివారం రాత్రి నుండి మొదలైన ఉత్సవాల సందడి ఆదివారం ఉదయం రథయాత్రతో వైభవోపేతంగా సాగింది. ఈ నెల 8వ తేదీన లాంచనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు.. లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణ ఘట్టం.. శకటోత్సవం.. రథోత్సవంతో కమనీయం చేస్తూ ముగిశాయి. ముతపల్లి అర్చక బృందం నేతృత్వంలో.. వేద పండితులు బ్రహ్మోత్సవాల తంతు మొత్తం దగ్గరుండీ జరిపించడం విశేషం. అత్యంత సుందరంగా అలంకరించిన ఆలయాన.. కొలువై ఉన్న ఈ యోగానంద నారసింహుడిని సర్వత్రా.. తమ ఇంటి ఇలవేల్పుగా భావించి భక్తి ప్రపత్తులతో దర్శించుకున్నారు. ప్రతి యేడాదికోసారి ఏప్రిల్ మాసంలో జరిగే ఈ జాతర వేడుకలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆశించిన విధంగానే ఏర్పాట్లు పూర్తి చేశారు.



**భక్తి ప్రపత్తులతో మొక్కులు..!**

పెద్దాపూర్ లక్ష్మి నరసింహ స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులు రథోత్సవాన్ని కళ్ళారా తిలకించారు. తాడు చేత బట్టి రథాన్ని ముందుకు రాగేందుకు జనం పోటి పడ్డారు. మరోవైపు మేకలు, కోళ్ళు బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి స్వామి వారి కృపకు పాత్రులైనారు. రథోత్సవం అనంతరం మెట్ల దారి ద్వారా గుట్ట పైన ఉన్న లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆలయ దర్శనానికి క్యూ లైన్ లో వెళ్ళారు. కోర మీసాలు, పట్టె నామాలతో పాటు ఇతర కానుకలను హుండీలో వేసి మొక్కులు సమర్పించుకున్నారు. జాతర ఉత్సవాల సందర్భంగా చాలా మంది తమకు ఇష్టమైన బొమ్మలు, ఆట వస్తువులు, తినుబండారాలు, స్వీట్లు కొనుగోలు చేశారు. భక్తుల రద్దీ, తాకిడిని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టింది. ఎంతో వైభవంగా.. ఎన్నో రంగులతో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టినప్పటికీ.. ఆలయ కమిటీ నిర్వాహకులు గానీ, సభ్యులు గానీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలోని వాల్ క్లాక్ లో సమయసూచిని పట్టించుకోక పోవడం విడ్డూరం అనిపించింది. ఎనలేని నిర్లక్ష్యం అని కూడా అనిపించింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101